“నమాజులో ఉన్నపుడు ప్రజలు (కొంతమంది) ఆకాశం వైపు చూస్తున్నారు, ఏమైంది వారికి?” ఈ ప్రసంగం చేస్తున్నప్పుడు ఆయన మాట కఠినంగా మారింది మరియు ఆయన ఇలా అన్నారు, "వారు దానిని (నమాజు సమయంలో ఆకాశం వైపు చూడటం) ఆపాలి; లేకపోతే వారి కంటి చూపు పోతుంది

అనస్ బిన్ మాలిక్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: “ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా పలికినారు: “నమాజులో ఉన్నపుడు ప్రజలు (కొంతమంది) ఆకాశం వైపు చూస్తున్నారు, ఏమైంది వారికి?” ఈ ప్రసంగం చేస్తున్నప్పుడు ఆయన మాట కఠినంగా మారింది మరియు ఆయన ఇలా అన్నారు, "వారు దానిని (నమాజు సమయంలో ఆకాశం వైపు చూడటం) ఆపాలి; లేకపోతే వారి కంటి
చూపు పోతుంది"
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

నమాజు ఆచరిస్తున్నపుడు లేదా ఇతరత్రా దుఆ చేసేటప్పుడు ఆకాశం వైపు చూసేవారిని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) హెచ్చరించారు. అలా చేసే వారిపై ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం తన మందలింపును, హెచ్చరికను తీవ్రతరం చేసినారు – వారి చూపు ఎంత త్వరగా లాగుకోబడుతుందంటే, వారు చూపు అనే భాగ్యాన్ని కోల్పోయే వరకు దానిని గ్రహించలేరు అని తనకు భయంగా ఉంది అని అన్నారు.

http://sunnah.global/hadeeth/te/show/10883